ఉమ్మడి వరంగల్
తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ -మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

కాకతీయుల శిల్పకళ అద్భుతం

చారిత్రక నేపథ్యం కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడుకోవాలి

రుద్రేశ్వర స్వామి,భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

Hon'ble Governor of Telangana
INTERACTION WITH DISTR OFFICIALS & WRITERS, ARTISTS, EMINENT PEOPLE
HANUM ONDA & WARANGAL DISTRICTS

తరంగాలు ప్రతినిధి/హనుమకొండ: ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని వేయి స్తంభాల గుడి, వరంగల్ లోని భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బుధవారం దర్శించుకున్నారు.హనుమకొండ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండ లోని వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,తదితరులతో కలిసి దర్శించుకునేందు కు రాగా జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.మంత్రోచ్చారణలతో ఆలయంలోనికి తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని రాష్ట్ర గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్ కు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు.దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా ఉన్నాయని, వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడాలన్నారు. ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వేయి స్తంభాల దేవాలయం నుండి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఆలయ పూజారులు, అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి పూజాభిషేకాలను నిర్వహించారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ప్రత్యేక వస్త్రాలను ఆలయ పూజారులు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు

గవర్నర్ కు ఘన స్వాగతం

తరంగాలు ప్రతినిధి/హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటన లో భాగంగా బుధవారం ఉదయం హన్మకొండ జిల్లా కు ఉదయం 10.30 గంటలకు చేరుకున్నారు. గవర్నర్ తోలుత యాదాద్రి, ములుగు జిల్లాల పర్యటన అనంతరం రెండవ రోజు హన్మకొండ, వరంగల్ జిల్లాల పర్యటనకు రోడ్ మార్గంలో ద్వారా హన్మకొండ జిల్లా ఎన్ ఐ టి అతిధి గృహానికి చేరుకున్నారు. తొలుత గవర్నర్ కు వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎం పి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ లు కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వ్యాఖడే, డిఎఫ్ ఓలు అనుజ్ అగర్వాల్,లావణ్య ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం గౌరవ పోలీసు వందనాన్ని గవర్నర్ స్వీకరించారు.

సాంప్రదాయ నృత్యాల ద్వారా గవర్నర్ కు ఘనంగా స్వాగతం

స్వయంభూ దేవాలయంలో శివలింగాన్ని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన గవర్నర్

తరంగాలు ప్రతినిధి /వరంగల్: రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖిలా వరంగల్ పర్యటన లో భాగం గా బుధవారం ఖుష్ మహల్ వద్ద జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన తెలంగాణ సాంప్రదాయ నృత్యాలైన కోలాటం,బతుకమ్మ బోనాలు, డప్పు ల ద్వారా గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మధ్య కోట లో ప్రదర్శించిన పెరిణి శివతాండవం, శివలాస్యం, రాణి రుద్రమ, చిందు యక్షగానం సాంస్కృతిక విలువలు సంప్రదాయాలను ప్రతిబింబింబించే విధంగా ప్రదర్శించిన నృత్యాలురాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ, రాష్ట్ర బిసి సంక్షేమ, రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, సిపి అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులకు ఆకట్టుకున్నాయి. కాకతీయ మ్యూజికల్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్ణోదయా పాఠశాల విద్యార్థులు ప్రతాపరుద్ర, రాణి రుద్రమ, గణపటిదేవ, ప్రజాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ విషధారణ వీక్షకులను మంత్రముగ్ధుల చేసింది. ఈ సందర్భంగా గవర్నర్ వారితో కలిసి పాదం కలిపి ఫోటోలు దిగారు. అనంతరం ఖిలా వరంగల్ లోని స్వయం భూ ఆలయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం అర్చకులు గవర్నర్ కు తీర్థప్రసాదాలను అందజేసి స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తో పాటు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ (సీతక్క) వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

రుద్రేశ్వర స్వామి,భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

చారిత్రక నేపథ్యం కలిగిన ఆలయాలను కాపాడుకోవాలి

తరంగాలు ప్రతినిధి/హనుమకొండ: ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని వేయి స్తంభాల గుడి, వరంగల్ లోని భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బుధవారం దర్శించుకున్నారు.హనుమకొండ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండ లోని వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.వేదమంత్రోచ్ఛారణలతో ఆలయంలోనికి తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని రాష్ట్ర గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్ కు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు.దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా ఉన్నాయని, వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడాలన్నారు. ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వేయి స్తంభాల దేవాలయం నుండి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఆలయ పూజారులు, అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి పూజాభిషేకాలను నిర్వహించారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ప్రత్యేక వస్త్రాలను ఆలయ పూజారులు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్

తరంగాలు ప్రతినిధి /హన్మకొండ : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని బుధవారం సాయంకాలం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించారు.గవర్నర్ వెంట తెలంగాణా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క,నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి,సిరిసిల్ల రాజయ్య,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఐ.ఏ.ఎస్,నగర మున్సిపల్ కమీషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఐ.ఏ.ఎస్ లు ఉన్నారు.ఆలయానికి విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ఆలయ ఈ.ఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శ్రీగోకులంలోని గోవులకు గోగ్రాసం పెట్టి ఆదిశంకరాచార్యులను,వల్లభ గణపతిని దర్శించి ఆలయంలో అమ్మవారికి ప్రదక్షిణ జరిపి ధ్వజస్తంభం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి సన్నిధానంలో కూర్చుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం గవర్నర్,మంత్రులకు, ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రములు బహుకరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమీషనర్ టి. శ్రీకాంతారావు,అసిస్టెంట్ కమీషనర్ రామల సునీత తదితరులున్నారు.

చారిత్రక వరంగల్ నగరం మరింత

సుస్థిరాభివృద్ధి సాధించాలి

హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం

Hon'ble Governor of Telangana
INTERACTION WITH DISTRICT OFFICIALS & WRITERS, ARTISTS, EMINENT PEOPLE
HANUMAKONDA & WARANGAL DI
Date : 28-0 | Venue: IDOC, Hanumakon
Shri. B.VENKATESHAM, I.A.S.
Principle Secretary to Governor
Shri. JISHNU DEV VARMA
Ms. పి. ప్రావీణ్య
I&PR

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

తరంగాలుప్రతినిధి/హనుమకొండ: వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని, కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ గీతాలాపన అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాల అధికారులతో సమావేశం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి, మహిళ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, విపత్తుల నిర్వహణ సమయంలో, ఇతరత్రా అంశాల కోసం వినియోగిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతిపాదిక కూరగాయల మార్కెట్, విపత్తుల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, బయో మైనింగ్ ప్లాంట్, కాళోజీ కళాక్షేత్రం, తదితర అంశాలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ వివరించారు. వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి, శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ చారిత్రక నగరమైన వరంగల్ లో అనేక చారిత్రక దేవాలయాలు ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుండాలన్నారు. రైతుల ప్రయోజన నిమిత్తం పీఎం కుసుమ్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినదని, ఈ పథకం ద్వారా సౌర విద్యుత్తు ను వినియోగించుకొనేలా అధికారులు రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుండడం పట్ల తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకరమన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి లో ముందంజలో ఉండడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నగరంలోని ఆస్పత్రులు ఎంతో పరిశుభ్రంగా ఉన్నాయనే విషయం తెలిసి చాలా సంతోషం కలిగిందన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో పర్యటించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సౌర విద్యుత్ విషయం ప్రస్తావన సమయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ, రైతులకు ఉచిత విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలుపగా గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. సమావేశం అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. జాతీయ గీతాలాపన అనంతరం సమావేశం ముగిసింది.

ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లన్న, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నాం

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :పంటకు మందు వేయడానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఒక రైతు మృతి చెందిన ఘటన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులో జరిగింది. వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామోజీ కుమ్మరిగూడెం తండాకు చెందిన భూక్య బిల్యా (50) ఇల్లంద గ్రామ శివారులోని భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. బుధవారం పంట పొలానికి మందు వేయడానికి తనకున్న ట్రాక్టర్లో ఎరువుల బస్తాలను వేసుకొని,బీల్యా నాయక్ తనకున్న ద్విచక్ర వాహనంపై ట్రాక్టర్ వెనకాల వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇల్లంద గ్రామ శివారు వద్ద వరంగల్ నుండి వర్ధన్నపేట వైపుకు వెళుతున్న షిఫ్ట్ డిజైర్ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బీల్యా నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

కాకతీయ స్కూల్లో వైద్య శిబిరం

తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట: ఇల్లంద గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం 2 పరిధిలోని కాకతీయ పాఠశాల లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి పిల్లలను పరీక్షించి మందులు ఇచ్చారు. బాల బాలికలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కండ్ల కలక వ్యాధి ఇప్పుడు తీవ్రంగా విజృంభిస్తుందన్నారు. దీనిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని అప్పుడే విద్యార్థులు మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి చదువు ను అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అబర్ల సాయి లు,సమ్మెట సదాశివుడు, ఏఎన్ ఎం సరోజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.